జనకుండు సుతుడును జన్నంబు చేసిన వనిత వారేమి కావలయు నీకు

అన్నదమ్ములు సోమయాజులై వెలసిన లలన వారేమి కావలయు నీకు

బావయు మరదియు బవరానకూలిన చెలువ వారేమి కావలయు నీకు

అల్లుండు మామయు అనిద్రెళ్ళివచ్చిన పొలతి వారేమి కావలయు నీకు

వావివరుసలు గణియింప వచ్చితేని పడతి మాతోడ మాటాడ వశమె నీకు

చాలు చాలు వెర్రివాదాలు మాని వగలుదీరిచి యేలవే చివురుబోణీ

www.telugulyrics.org



Contributed By: Satyam Changavalli